నిరాకరించాడు రాజు మంత్రి చేసిన దుర్భాషలాడించి శిల్పకుమారులను ఎదిరా ధరించినందున యువకులకు భయంకరమైన యుద్ధం జరిగింది. ఆ ఘోరాజంలో కామాక్షీదేవి యనుగ్రహం కలిగిన శిల్పి బ్రాహ్మణులే రాజు సైన్యములను జయిం గలిగారు. చోళాంగునికి అవమానమయింది. అవమానంతో రాజు చింతకూడా ఎక్కు కుంది

మంత్రి కపటం పన్ని అతి వినయంచూపి క్షమాపణలుగోరి "రాజుగారు మిమ్ము సత్కరించ పిలుచుచున్నా"రని నమ్మించి శిల్పికుమారులను మున్ముందను రాజభవనంలోనికి గొనిపోయిన తరువాత వారిని మిత్తికులలోకి దీసిన గోతులలో పూడ్చిపెట్టి తలలు నరికించారు ఆ శిరములు నేలమీద పడక ఎగిరిపోయి తిరుగుచు మార్గమున తిరుగాడుచు మంత్రిగారిని పిలిచినై, ఆ భయంకర దృశ్యము చూచిన ధర్మపాలుడు కామాక్షి దేవాలయమునకుపోయి "యిదియేమి యన్యాయముతల్లీ!" అని వాపోయాడు కామాక్షిదేవి కోపంతో చూచినంతనే మంటలుపుట్టి సర్వమంతా కాల్చివేయు పరిస్థితి సంభవించింది చోళాంగ మహారాజు తన పరివారంతో సహా వచ్చి ధర్మపాలుని పాదాలమీద బడ్డాడు

ధర్మపాలుని ప్రార్థన మన్నించిన కామాక్షీదేవి మంటలు చల్లారచేసింది. ఆమె చెప్పించిన వాక్యములోనికి మంత్రిసేనాధుల తలలు వచ్చి నిలచినై రాజకోటలో నరికి వేయబడిన శిల్పకుమారులకు దేవి సంకల్పమున తలలువచ్చి వారు లేచి వచ్చారు. పశ్చాత్తపమంటున్న తలలు దేవి పాదములక్రింద వెలసినై నేటికిని ఆ యమ్మవారి పాదములక్రింద మనకా మూడుతలలు స్పష్టాంతరముగా కనబడుచున్నది

ఆ మూడు తలలు పాదముల క్రింద నున్న కామాక్షిదేవి చాలాచోట్ల మహా మాయాదేవిగా వెంచేసి యున్నది మహామహిముల మహామ్మాయి దేవాలయము ఎక్కువగా తెలంగాణాను చెందిన కోలంపాడు, మంగళపల్లి, పెద్దకోట్ల

పల్లి, సిద్ధిపేట మొదలైన గ్రామాలలో వెలసియున్నవి నెల్లూరు మండలానికి చెందిన రంయుపాలు నందును యాదమ్మ వివాహమునకు పొందుము క్రింద నీ మూడు తలలు పడియున్నవని వివరించాడు

నాయనలారా! పూర్వమొకప్పుడు లక్ష్మీదేవి యీ ప్రపంచమునందంతకు నేనే ముఖ్యమైనదానను, సరస్వతియు నేనే ముఖ్యమైనదానినని వాదమాడింది. ఆ విషయం తెలిసిన బ్రహ్మదేవుడు సరస్వతిని మందలించి నీ వెంత విద్యావతివైనను లక్ష్మీ ధనవంతురాలగుట వల్లను, పండితులు శ్రీమంతులను యాచించవలసినవారే" అని పలికినందున సరస్వతి భర్తమీదను అలిగి నదియందు కలిసిపోయింది. భార్య తన చెంత లేనందున బ్రహ్మదేవుని మనసు విచారమైయుండగ, ఆకాశవాణి "విధాతా! సప్త నదీ ప్రతిక్షేత్రమును కాంచీపురమందు నీవు అశ్వమేధయాగములు చేసినచో నీకి చిత్తచాంచల్యము తీరగలదని హెచ్చరిక చేసింది

చతుర్ముఖుడు సంతసించి కాంచీపురమునందే యజ్ఞంచేయ ప్రారంభించాడు ఆ యజ్ఞానికి సత్యలోకమునందలి మునులు దేవతలంతా వచ్చారు వశిష్ఠ మహాముని బ్రహ్మయాజ్ఞపై సరస్వతిని కర్తృత్వపు రమ్మని పిలిచాడు కాని ఆమె నిరాకరించింది అంత పరమేష్ఠి బ్రహ్మదేవుని పుత్రికయైన సావిత్రిని ధర్మపత్నిగా స్థిర పరచి-ఆమెను తన వెంటనుండగ యజ్ఞంచేయ మొదలుపెట్టాడు

ఆ యజ్ఞ సమయంలో దేవతలకు జరుగుచున్న మర్యాదలు తమకు జరుగుటలేదని గొప్పవాళ్లు పెనుకొన్న రాక్షసులు వెడలిపోయిన తరువాత సరస్వతిని ప్రసన్నురాలిని చేసికొని 'అమ్మా! నీ పెనిమిటి నీవుగాక యింకో స్త్రీని నీ స్థానము నందుంచుకొని సభనమ్మించుట సమంజసమా' అని యాగాధ్వంసము కొరకు మమ్ము సభనుండి వెలివాండ్రని బాధపడ్డారు. "ఇంత యన్యాయమెందైన నున్నదా, జన

ఈ సమయంబున వేరగాని వానినట్లు యూరకుగా ఉండియుండవని నిగారపత్ము నిఖ్య పాపు' మని చెప్పుటచే మేము వచ్చినారమని వాదిలు చెప్పారు

అప్పుడు మాటలాడకుండిన సరస్వతిని బ్రహ్మ మిడిదెబ్బ అప్పటి నుండి నదీరూపమున భయంకర ఘోష చేయుచు యజ్ఞశాల చెంతకు ఉరుగుట చూచుచున్న వారందరు చేతు వారలు పారిపోయారు నారాయణమూర్తి స్తోత్రం చైతన్యంతో ఉదయించుట గమనించాడు మహావిష్ణువు యీ సరస్వతి నదియైనది వేగవతియను పేరున వెంట పాయలుగ చీలింది, తరువాత దానినుండి వెలిగిన యజ్ఞకుండము ప్రజ్వలించు శక్తి వలన అనుమండలము యజ్ఞశాలయను నామము వహించునది. ఆయు యిప్పుడు సరస్వతినే వక్ర స్థానమునందుంచుకొని పరిగెత్తి యజ్ఞములు ప్రత్యక్ష మూర్తి వాడు శ్రీమన్నారాయణుడు సరస్వతి బ్రహ్మలకు ప్రత్యక్షమై "మీరు యజ్ఞ మొనరించిన యీ పుణ్యక్షేత్రము నందే నేను వరదుడనై యుందు" నని వరమిచ్చాడు

అందుచే యీ కలియుగమందు కాంచీ క్షేత్రము వరదరాజ స్వామి సన్నిధియై దేవదేవుడైన పెరుందేవి తాయారుతో వెంచేసియున్నాడు, ఆ చెప్పిన నాటినుండి యీనాటి వరకును దీపపూజ, పుష్పపూజ, మానసపూజలతో గరుడ సేవాబ్రహ్మోత్సవము అతివైభవముగ జరుగుచున్నవి వివిధ వాహనాలంకారములతోను, నూతన చంద్ర ప్రభలతోను, జరుగుచున్న వైభవములు పర్వసాధకములు, యిష్ట ప్రియమైన అయోధ్య మధుర మాయా కాశీ కంచి అవంతిద్వారకయను క్షేత్రము కలియుగములోను యీ కాంచి విశిష్టస్థానము లభించింది

ఇంక ఇరువదెనిమిది విష్ణ్వాలయములు-నూట నాలుగు శివాలయములు-యిరువదొక్క తీర్థములు-ఏకామ్రనిలము, మామిడిచెట్టు క్రింద వెలసియున్నాడు వెన్నముఖ ప్రఖ్యాతిగాంచినదని వివరించిన సదానంద యోగి మరుదినమున ప్రయాణం సాగించి పక్షితీర్థంలో మజిలీ చేశాడు

పక్షి తీర్థం క్షేత్ర మజిలీ

నాయనలారా! పక్షితీర్థమను స్థలము చెంగల్పట్టునందున్నది. కృతయుగము నందొకప్పుడు సర్వసంగ పరిత్యాగులు-జితేంద్రియములునైన ఎనిమిది మంది మహామునులు బ్రహ్మానంద భోగముల ననుభవించు కోరికగలిగి శివుని తపమాచరింపగా పరమశివుడు ప్రత్యక్షమై 'మీకేమి కావలయు' నని యడిగాడు. మునులంతట నిజమును చెప్పలేక తటపటాయించుచు "మాకు మీ సేవయే కావలయు" నన్నారు. కాని సాంబశివమూర్తి వారి మనసులోని మమకారము గ్రహించినందున "యోగీంద్రులారా! నేను మీ నిజసంకల్పము తెలిసికొంటిని. మీ మనమందు గురుసు ఎనిమిది పక్షులై జన్మింపుడు. ఒక్కొక్కయుగమునందిద్దరు. రెండు పక్షుల చొప్పున ప్రతిదినము గంగాస్నానము చేసివచ్చి నా ప్రసాదమును తినిపోవుచుండుము. ఆ తరువాత జన్మమున మీరు మోక్షం నొందగల"రని తెలిపి యదృశ్యుడయ్యాడు

పరమశివునిచే నాజ్ఞాపింపబడిన యామునులే కృతయుగమున పూషవిధాతలను పేరుగల పక్షులయ్యారు. త్రేతాయుగమున సంపాతి జటాయువులను పేరుగల పక్షులయ్యారు. ద్వాపర యుగమున శంభుగుప్త మహాగుప్తులను పేరుగల పక్షులయ్యారు. కలియుగమున శంబర శంబరాదులను పేరుగల పక్షులై ప్రతి దినమును గంగాస్నానముచేసి ఇచ్చటకు వచ్చిపోవుచున్నారు

యాత్రికులు ఉదయం కాలకృత్యములు తీర్చుకొని తరువాత పక్షి తీర్థంలో సుస్నాతులై కొండనెక్కిపోయి స్వాములవారికి పండ్లు, పూలు కర్పూరములు సమర్పించిన కొంతసేపటికి దేవాలయమునకు సంబంధించిన పక్షి పండారం వారు వచ్చి భక్తాదులిచ్చిన ఆహారములను సేకరించి చక్కెరపొంగలి కలశమును ఖ్యాత పాత్ర

లకు వెంటనే వచ్చి స్వామివారికి నైవేద్యముచేసి పూజావిధానము ముగించెదరు. తరువాత పూజారులు వెదురుమీదను-యాత్రికులు వేయగను ప్రార్థనయుండి రెండు రెండు మామిడిపండ్లుగునున్నవాటిని గిన్నె మార్గమునుండి రెండు గజములుపెట్టి వాని పైబడిన పొంగలిని పీస-నేదని తాగి, తిరిగిపోవును. అనంతరము నా ప్రసాదము సంబరకు పంచిపెట్టుదురు

ప్రతి సంవత్సరం రెండేండ్లకొకసారి పర్యాయము ఈ పేటగిరియందున్న ఆదిదేవు దివ్యస్థలం రుద్రకోటీశ్వర క్షేత్రము అచట వింతలు జరుగుచుండుటయు సంప్రదాయము దేవాలయ పెత్తనపువారికి తెలుపు స్వప్నములను మరి దినము సందర్భ మంచి ధ్వని వినబడును. అంతట నా యధికారి శంఖ తీర్థములో స్నాన మొనరించివచ్చి పరిసరంబులందు వెదుకుచుండగా వారికొక మహోత్కృష్టమయినదాను, దాని శంఖమును భక్తి శ్రద్ధలతో నెత్తి బంగారుతొట్టి యందుంచి కొండమీది పేట గిరీశ్వరస్వామి సన్నిధికి మహోత్సవంతో తీసికొనిపోయి స్వామియందుంచి పూజించెదరు. ఇంతకు పూర్వమున్న శంఖముతో నిది యనియుండును, ఇట్టి పెక్కు శంఖములన్నియు దేవాలయమునందు పెట్టబడియున్నవి.

పూర్వము చౌక్యమ్మయను కన్య నిచట తపముచేసి, ప్రసన్నుడైన యా రుద్రకోటీశ్వరునే వివాహమాడి ఈ పేటగిరిమీద కాపురముస్నదని, అందువలన కోపించి త్రిపుర సుందరీదేవి ఈ కొండదిగి వచ్చినదనియు, స్వామివారు తన భక్తుని దేవిచెంత తోడుండమని నియమించి వారు మాత్రము త్రిపుర సుందరి త్రిపురసుందరి దగ్గరకువచ్చి పోవుచుందురను గాథ వినబడుచున్నది అట్లు అమ్మవారి దగ్గరకు వచ్చిన స్వామియే దిగువ తిరుపతియందలి పెద్దగుడిలోనున్న భక్తవత్సలేశ్వరుడని ప్రసిద్ధి కెక్కినట్లును, చౌక్యమ్మ చౌక్యమ్మనాయకి యనబడు నియు తెలియుచున్నది

ప్రతి చైత్రమాసమున స్వామికి బ్రహ్మోత్సవములు జరుగుచున్నవి. ఆ సందర్భమున దేవతామూర్తులన్నింటిని వెండిగిరిపై ఊరేగింపు చేయించుదురు. వెండిగిరి మీద సంజీవి మొదలయిన దివ్యౌషధులున్నవని నమ్మి వర్షాకాలమునందా చెట్లపైబడిన నీటిచే నేలయు పవిత్రమైనదని చాలామంది నమ్ముచున్నట్లు వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి చిదంబరంలో మజిలీ చేశాడు.

చిదంబర క్షేత్ర మజిలీ

నాయనలారా! చిదంబరం ఎంత గొప్ప శివక్షేత్రము. ఇచ్చట నటరాజ స్వామి ముఖ్యదైవము. చిదంబరమునకు సమీపము నందున్న ఒక్క గ్రామంబున నందుడను పంచమ బాలుడున్నాడు. వానికి నటరాజుమీద మొదటినుండి భక్తి శ్రద్ధ ఎక్కువ. అది తెలిసికొనలేనివారు నందునికి పిచ్చి పట్టినదన్నారు. నందుడెంత స్వామిని చూడాలని తహతహలాడినా యజమాని వానిని చిదంబరం పంపడానికి ఇష్టపడలేదు.

చివరికెట్లో యజమాని అనుమతి తీసికొని నందుడు చిదంబరం చేరుకున్నాడు కాని తక్కువజాతి వాడైనందున వానిని దేవాలయంలోనికి రాకుండా పూజారు లడ్డగా యుంచారు. ఐనా దూరాన నిలువబడిన నందుడు జనంలోనుండి తొంగి చూచుచున్నాడు. వాని భక్తికానందించిన నటరాజు తన ఎదుటగానున్న నందీశ్వరుని కొంచెం ప్రక్కకొదుగుమన్నాడట. నేటికి ప్రక్కకొదిగిన నంది మనకక్కడ కనబడుతుంది. ఆ రాత్రి నటరాజస్వామి పూజారుల కలలో కనబడి 'నా భక్తుని తీసుకు రండి!' అని చెప్పాడు. మరునాటి యుదయము మా బ్రాహ్మణులు నందుని చేరి "అయ్యా! నిన్ను స్వామి దర్శనానికి తీసుకుపోవచ్చాం కాని ఇలా కాకుండా

[illegible] [illegible]రావడం [illegible] ఉన్నాయి. సంఘటనయందు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నేపటికి విభూది రేఖలు, [illegible] [illegible] [illegible] నిర్విఘ్నాను దేవాలయాధికారు లంతట [illegible] [illegible] [illegible] నటరాజ సన్నిధికి తీసుకొనిపోయారు ఇది మహా[illegible] [illegible]

[illegible] నటరాజస్వామి దర్శనమిచ్చుచున్నాడు వారి [illegible] [illegible] [illegible] బంగారు ప్రతిమయై [illegible] క్రిగింట చూచుచున్నది. [illegible] [illegible] [illegible]యున్నారు అమ్మవారికి [illegible] [illegible] [illegible] [illegible] దేవాలయంబున [illegible] ప్రాకారములు. వెలుపలి [illegible] [illegible] నాలుగు గోపురములున్నవి

[illegible] ప్రాకారములలోను వరుసక్రమముగ చిత్ర-కనక సభ [illegible] [illegible]-దేవసభ లున్నవి మొదటిదైన చిత్రసభయందు [illegible] [illegible] తాండవమూర్తి నెలకొనియున్నాడు రెండవదైన కనక సభయందు [illegible] [illegible] జరుగుచున్నవి మూడవదైన రాజసభయందు వేయినాళ్ళ [illegible] [illegible]. నాల్గవదైన నర్తక సభయందు ఊర్ధ్వతాండవేశ్వరులై యున్నారు [illegible] [illegible] [illegible] [illegible] సుబ్రహ్మణ్యేశ్వరుడు [illegible] [illegible] [illegible] [illegible] శివమూర్తి మున్నగాగల దేవశిల్పము లున్నవి

[illegible] విగ్రహములకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]యున్నవి. ఆ [illegible] [illegible] [illegible] ఏమి జరుగుచున్న దెవరికిని తెలియుపు. [illegible] [illegible] [illegible] [illegible] పరిపాటియైనది [illegible] క్షేత్రమున శివగంగా [illegible], [illegible] తీర్థము, పరమానందతీర్థము, వ్యాఘ్రతీర్థము, నాగతీర్థము, [illegible]తీర్థము, [illegible] తీర్థము, బ్రహ్మ తీర్థము, శివతీర్థము అనునవి నది తీర్థములు ప్రశస్తములు.

కాంచి యందున్న ఏకామ్రేశ్వర పృధ్వీలింగము జంబుకేశ్వర మందున్న జంబుకేశ్వర అప్పులింగము తిరువణ్ణామలై యందున్న అరుణాచలేశ్వర తేజోలింగము కాళహస్తి యందున్న శ్రీ కాళహస్తీశ్వర వాయులింగము వలెనే చిదంబరము నందున్న చిదంబరేశ్వరాకాశ లింగము ప్రసిద్ధి గాంచినందున ఈ క్షేత్రమును పుండరీక పురమనియు వ్యాఘ్రపురమనియు బిల్వవనమనియు చెప్పుచున్నారని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించి చియ్యాళిలో మజిలీ చేసాడు

చియ్యాళీ క్షేత్ర మజిలీ

సాధుసజ్జనులారా! ఈ చియ్యాళియందు వెలసియున్న శైవము ప్రఖ్యాతి వహించినది. ఇది నదీయుపస్థమైన త్రిపుర సుందరీదేవి మరియొక కోవెలయందు వెలసి యున్నారు. దేవాలయమునకు చేరువలో బ్రహ్మతీర్థ మున్నది దేవాలయము నందు లింగములు-మందిరములు-భక్తుల ప్రతిమలు అనేకముగా నున్నవి యాత్రికులు కావలసిన పూజా ద్రవ్యములుగాని-ఇతర వస్తువులుగాని దేవాలయము లోనే విక్రయించుచున్నారు.

ప్రధానాలయమునకు దగ్గరలో నొక పెద్దగుహ యున్నది అచటినుండి సొరంగముగా కొన్ని మైళ్ళు దక్షిణముగా పోయినచో యెత్తయిన, పార్వతీ పర మేశ్వరుల విగ్రహములు ప్రత్యక్షముగ వెలసియున్నవి ఆ పురాతనమైన గుహలోని ... అందుండి మరికొన్ని మెట్లెక్కి ఎడమగా పోయినచో శివనాథస్వామి దర్శించును పూర్వము శివనాథుని గాంభీర్యమును చూడ లేక బ్రహ్మాది దేవతలు ప్రార్థించినందున నా దేవుడు దిగంబరుడై ప్రశాంతముగా నుండు న్నాడని చెప్పుదురు. ఈ మూర్తికి శుక్రవారమునందు పునుగు జవ్వాజి మొదలగు సుగంధ ద్రవ్యములతో అభిషేకములు, అలంకారములు, భోగములు చేయబడు చున్నవి

మరియు నిచటకు సమీపము నందే వైద్యనాథమున్నది ఆలయము నందు వైద్యనాథులు ఒకము యుండుటను, బాలాంబికా అమ్మవారు ఒకటి యుండుటను నెలకొనియున్నారు చేరువలోనే రామలక్ష్మణులు జటాయువునకు దహన సంస్కారములు గావించిన త్రేతాయుగము నాటికుండమున్నది ప్రధానాల యంబునకు మూడు ప్రాకారములున్నవి రెండు ప్రాకార మంటపంబులును మంది రము లున్నవి వెలుపలి ప్రాకారమున నాలుగు గోపురములున్నవి అచటనే సిద్ధా మృత కుండమున్నది అందలి జలము సేవించినవారికి దీర్ఘాయురారోగ్యము కలుగుచున్నందువలనే యిచ్చటి కుండమునకు సిద్ధామృత కుండమనియు ప్రముఖ దైవమునకు వైద్యనాథస్వామి యనియు నామము లేర్పడినవి ఇచటి కుమారస్వామికి కార్తీకమాసములో కృత్తికానక్షత్ర ఉత్సవములును ప్రత్యేకముగ గొప్ప వైభవములు జరుగుచున్నవి

అచటకు ఇరవైమైళ్ళ దూరమున మయూరం క్షేత్రమున్నది ఈ శివక్షేత్రము కూడా కావేరీనదీ తీరమున దక్షిణమునందు యున్నది అందున్న మయూరేశ్వరుండును స్వయంభూ లింగమనియే చెప్పబడుచున్నది స్వామి ననుసరించి దేవేరియైన అభయాంబికాదేవి- గణపతి- కుమారస్వామి- నటరాజు మొదలయిన వారలకు గూడ కోవెల లమరియున్నవి వారికి పూజాది వేడుకలు జరుగుచున్నవి

అయిలనే కావేరి తీరమున ఉత్తరమునగానున్న తియపందతురైయందు శ్రీ కుమరరంగనాయకస్వామి వెంచేసియున్నాడు నాలుగు భుజములు, తలయందు సూర్యబింబము, నాభికమలమున చతురాననుడు, చరణములందే చంద్రుడున్న యా మూర్తి సుందరముగ నున్నది. అందెయున్న భూదేవి కావేరి గంగా ప్రతిమలు శోభగలవి అచటను వేడుకలు విధివిహితంబుగ జరుగుచున్నవని వివరించిన

సద్భావనతో మెలగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి రాజమన్నారులో మజిలీ చేశారు

రాజమన్నారు క్షేత్ర మజిలీ

నాయనలారా! పూర్వమీ క్షేత్రమున గోభిల మహాముని చాలాకాలం తపస్సు చేయగ శ్రీకృష్ణ భగవానుడు దర్శనమిచ్చి "మహామునీ! నీకేమి వరము కావలయు"నని యడిగెను. గోభిలుడంతట దేవదేవుని యభినందించి తరువాత "మహాత్మా! నేను తపమాచరించినదియు, మీరు నాకు దర్శనమిచ్చినదియునైన ఈ ప్రదేశము దివ్యస్థలమై భక్తజన పాలనార్థము మీరిందే స్థిరనివాసముగ నుండుటయే నాకు కావలయు"నన వాసుదేవుడు సంతసించి "వత్సా! నీవు కోరినట్లునే నేనిచట సంతాన గోపాలస్వామి అను పేరున నిలిచియుందును. ఈ క్షేత్రము మందిరము మీదట చంద్ర విమానమనియు దక్షిణద్వారకాపురమనియు ప్రసిద్ధినొంద గల"దని చెప్పి యదృశ్యుడయ్యెను.

నేడా స్థలము మన్నార్గుడి స్టేషనుకు ఉత్తరమున నాలుగు క్రోసుల దూరములో వెలుగొందుచున్నది. దానినిపుడు రాజమన్నారు గుడి క్షేత్రమనియు చెప్పుచున్నారు. ఇచట పంచభైరవులు, ఆళ్వారులును వేంచేసియున్నారు. ఈ స్వామికిరు పక్కలను శేషవటపత్రసాయి కిరుపైపులందు భూదేవి, శ్రీదేవియు నున్నారు. మూర్తులకు విలువైన యలంకారము లున్నవి.

ఇచటి హరిద్రాతీర్థము శంఖుతీర్థము, చక్రతీర్థము, క్షీరాబ్ధితీర్థము, గోపీనాథ తీర్థము, అగ్నితీర్థము, లక్ష్మీతీర్థము, కృష్ణతీర్థము, గజేంద్రమోక్షతీర్థము లున్నవి. వీటిలో పెద్దదైన హరిద్రాతీర్థము ముఖ్యమైనది. ఇచ్చట ఎత్తయిన గోపురములు మనోహరముగ కానవచ్చును. మధ్యభాగంలో రాజమన్నారుస్వామి చంపకలక్ష్మి సమేతుడై వేంచేసియున్నారు. సంతాన గోపాలదేవునకు వెండి రథమున్నది. ఆ స్వామి విగ్రహము నెత్తుకొని ప్రార్థించి ఆరాధించిన వారికి సంతానము

కలుగుచున్నదని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించి పోయి కమలాలయంలో మజిలీ చేశాడు

కమలాలయ క్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ కమలాలయమైన శ్రీ వాల్మీకస్వామి ప్రధానమైనది. పూర్వము దేవ దానవులకు జరిగి యుద్ధంలో ముచికుంద మహారాజు దేవేంద్రునకు సాయంచేశాడు దేవతలకు విజయం లభించింది దేవేంద్రుడతని ముచికుందుని గౌరవముగ స్వర్గమునకు తీసికొనిపోయి రాజా! నీ సహాయమువలన మేము మేలు పొందితిమి నా వలన నీకేమి ప్రత్యుపకారము కావలయునో కోరుకొను' మనగా ముచికుందుడు "శ్రీమంతి నారాయణ నంపుడు లక్ష్మికి చేయు, నీ పూజయందుంచబడిన త్యాగరాజస్వామి విగ్రహము నిచ్చినచా' లన్నాడు

ముచికుందు డడిగిన దానిని కాదనలేక, పూజయందున్న దాని నియలేకను సంకటంబునపడిన ఇంద్రుడు మరికొన్ని విగ్రహములట్టివే చేయించి వానియందు నీకు కావలసిన దానిని తీసికొను మనగ రాజేంద్రుడొక దానిని తీసుకొనిపోయాడు ముచికుందుని స్వప్నమున నారేయి త్యాగరాజస్వామి కనబడి "సరిపోలా! నీవు తెచ్చినది నిజమైన పూజలోని ప్రతిమకాద"ని చెప్పినందున నాతండు మరునాడు దేవేంద్రుని యొద్దకుపోయి "యిదిరాయు, నాకు నీ పూజయందున్న దానిమే కావల"నన్నాడు పురందరు డేమియు ననలేక విగ్రహంబుల నన్నింటిని కాదు దీయిచ్చి పంపించాడు.

ముచికుందుడంతట వానిని భూలోకమునకు గొనివచ్చి దేవేంద్రుని పూజ యందుంచబడిన ప్రతిమ లింగమనీ తిరువాలూరునందు ప్రతిష్ఠ గావించిన పిదప వానిని తిరువాంబూరు తిరుక్కారవిల తిరునల్లారు తిరుకారాయలు తిరుమల క్కాడు వేదారణ్యము లనుచోట్ల స్థాపన చేశాడు. ఈ క్షేత్రములన్నియు మొదట తిరువాలూరునకు చుట్టుపక్కలనున్నది తిరువట్టూరినం బడుచున్న తిరుమల

దాని చెన్నపురికి యుత్తరమున నైదుమైళ్ళ దూరమున నున్నది. తిరువారూరులో దేవార్చితమైన త్యాగరాజమూర్తినే వల్మీకేశ్వరుం డనుచున్నారు

పూర్వ మొకానొక సమయంబున దుర్వాస మహాముని చేసిన ఘోర తపసును తానందించి త్యాగరాజస్వామి వల్మీకము నుండి సాక్షాత్కరించినందున నాదేవునకు వల్మీకేశ్వరుండను పేరు వచ్చింది దానికి చేరువయందే దుర్వాసముని సమాధియు గలదు ఈ క్షేత్రమందలి స్వాములవారి తీర్థ ప్రసాదంబులవెట్టి కట్టుబాటులు లేవు స్వామికి వార్షికాదాయములురాగల సదుపాయంబులున్నవి ఇచటి కీశాన్యము నందొక క్రోసు దూరములోని హాటక క్షేత్రమందు శ్రీరామునిచే పూజింపబడిన అన్నపూర్ణా విశ్వనాథమూర్తులు గణపతి, కుమారస్వామి, చండికేశ్వర మూర్తులున్నవి. దేవాలయ మండపములో శ్రీరుద్ర పాదములు శ్రీరామ పాదములు కన్పట్టుచున్నవి యాత్రికు లిచట పిండములు వేయుదురు పురబాహ్య ప్రదేశమున హనుమత్సమేత సీతారామ లక్ష్మణాలయ మున్నది

హాటక క్షేత్రమందలి అన్నపూర్ణా విశ్వనాథ విగ్రహము లొక చోళరాజ ప్రతిష్ఠలట. రాజుగారి ఆలమందలోని యొకావు పొదుగున పాలెన్నడును కనరాక నుండుటచే, రాజు కారణ మేమియో తెలిసికొన నొక దినంబున గనపువేయ వచ్చిన గోవును వెంబడించెనట ఆవు దూరముగా బోయి పుట్టమీద నిల్చి పొదుగులోని పాల నందు విడచుట గాంచుటం జూచి రేడా పుట్టను త్రవ్వించి చూచుటయు, భూమి యందె అన్నపూర్ణా విశ్వనాథ విగ్రహంబులు కన్పించుటయు జరిగినందున చోళ రాజా మూర్తుల కాలయము నిర్మించి పోషణ సౌకర్యముల కల్పించెననియు దెలియుచున్నది ఆవు పాలు పిండబడిన పుట్టగల చోటునందే క్షీర పుష్కరిణి యేర్పడిన దనియు క్షేత్ర పురాణములు చెప్పబడుచున్నవి క్షీర పుష్కరిణి యందు గంగా యమున సరస్వతి గోదావరి కృష్ణ తుంగభద్ర కావేరి తామ్రపర్ణి సరయూ నదుల మహాత్మ్యము కలదని ప్రతీతి

కమలాలయ తీర్థము నందనేక మండపములు ఘట్టములు గలిగి మిగుల విశాలముగనున్నది అదియందొకట సప్తఋషులు తపసు చేసినట్లును చెప్ప

మన్నారు దేవాలయ ప్రాకారమును నూటెనిమిది చిన్న చిన్న గుడులున్నవి దేవళంబునకు మూడు ప్రాకారము. నాలుగు గోపురములున్నవి మొదట ప్రాకారములో వేయిగాళ్ళ మండపమున్నదని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణము సాగించిపోయి కుంభకోణంలో విడిది చేశారు

కుంభకోణం క్షేత్ర మజిలీ

నాయనలారా! ఈ కుంభకోణమున కుంభేశ్వర, నాగేశ్వర, సోమేశ్వర, కాళహస్తీశ్వర, విశ్వేశ్వర, గౌరీశ్వర, అవిముక్తేశ్వర, బాణపురీశ్వరులను శివాలయంబు లెనిమిదియు, చక్రపాణి, వరాహస్వామి, శరనారాయణాది విష్ణ్వాలయములు. ఆరు ప్రథమ శ్రేణికి చెందినవి మంగళాంబికా సమేత కుంభకోణేశ్వరాలయము. సీతాసమేత రామాలయం-కోమలవల్లీ సమేత శార్ఙ్గపాణి దేవాలయం విజయవల్లీ సమేత చక్రపాణి దేవాలయం జ్ఞాన ప్రసూనాంబా సమేత నాగేశ్వరాలయం - సోమసుందరీ సమేత సోమేశ్వరాలయం - బాలాంబా సమేత, బాణాపురీశ్వరాలయము - అమృత వల్లీ సమేత అవిముక్తీశ్వరాలయం - అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయం - అభయాంబా సమేత కరావతేశ్వరాలయం - త్రిపురసుందరీ సమేత గౌతమేశ్వరాలయము మరిగొంత భూతవారాహస్వామి దేవాలయములు మొదలైన వెన్నియో కలవు

పూర్వము చంద్రుడు తపసుచేసి శ్రీమన్నారాయణుని ప్రత్యక్షింపజేసుకొని ఐశ్వర్యములను ప్రసాదింపు"మని కోరగా నారాయణుడు శశితో "ప్రియా! శశధర! నీయవలసిన లక్ష్మి యిప్పుడు నా చెంతలేదు కోరిక తీర్చ [illegible] నేను వరాహ తారములు ధాల్చుచున్న సమయంబున నామె వైకుంఠము విడిచి [illegible] భూలోకమందలి కుంభకోణ క్షేత్రమునందు స్వర్ణ పంకజారణ్యమున మంగళాంబికా నామంబున నవతరించి యున్నది. ఇకమీద నేను కుంభకోణేశ్వరుడనై మంగళ దేవత చెంతనే యుండబోవుచున్నాను

లక్ష్మీదేవి యచట పరిశుద్ధాత్మతో తపసుచేసి నిర్మించిన లక్ష్మీ సరోవరంబున స్నానించినవారికి వైకుంఠము సిద్ధించుట యందనుమానము లేదు. బ్రహ్మాది దేవతలు ప్రతి సంవత్సరమును వచ్చి లక్ష్మీ సరోవరంబున పవిత్ర స్నానములు చేసి పోవు చున్నారు. క్షేత్రమున మూడురాత్రులు నిద్రించినవారికి బ్రహ్మలోక ప్రాప్తి యగును. నీవచ్చటకుపోయి అందు వెలసియున్న నా కుంభకోణేశ్వర మూర్తినారాధించితివేని నీ సంకల్పము తప్పక నెరవేరగలదని చెప్పి యదృశ్యమయ్యాడు

చంద్రుడు కుంభకోణమునకు పోయి లక్ష్మీసరోవరంబున స్నానమాచరించి మంగళాంబికా కుంభకోణేశ్వరులనారాధించిన తరువాత. వానికి సర్వసంపదలు లోక పూజితము సర్వగ్రహ మండలమున స్థానములు ప్రాప్తించినవని వివరించిన సదానంద యోగి మరుదినంబున ప్రయాణం సాగించిపోయి శ్రీరంగంలో మజిలీ చేశాడు

శ్రీరంగక్షేత్ర మజిలీ

నాయనలారా! శ్రీరంగనాయకస్వామి నిలయమైన శ్రీరంగం మహా మహిమలు గలది ఆదియందు శ్రీరంగనాయకస్వామి ప్రణవమును పూజించుకొనుచుండగా నారాయణమూర్తి బ్రహ్మదేవుని కీయగా బ్రహ్మ మనుచక్రవర్తికీయగా మనువు ఇక్ష్వాకుని కీయగా సూర్యవంశీయులనుండి శ్రీరామునకు సంక్రమించి రాముని నుండి విభీషణునకు లభించింది విభీషణుడు దానిని లంకకు గొని పోవుచుండగ దేవతలందరు అంతరాయం కలిగించాలనుకున్నారు

అయోధ్యనుండి లంకకు పయనించుచున్న విభీషణుడు ఉభయ కావేరి నదుల మధ్యభాగమునకు చేరునంతలో సంధ్యాసమయమయ్యింది. రంగనాయక

విగ్రహమును నేలమీద పెట్టరాదనియు, అట్లు పెట్టినను తిరిగి పెకలించుట సాధ్యం కాదనియు వానికి తెలియును అందువలన అటు యిటు చూచి సమీపమునందున్న ఒక బ్రాహ్మణుని పిలిచి "అయ్యా! నేను సంధ్య ముగించుకొని వచ్చువరకు నీవీ బొమ్మను పట్టుకొనుము నీకు మంచి బహుమతినిస్తా"నన్నాడు ఆ మాయా బ్రాహ్మణుడు విభీషణుని మోసగించుటకై మారు రూపమున వచ్చిన వినాయకుడు కావున సమయం దొరికినదని లోలోన సంతసించుచు పైకి "అట్లనే పట్టుకొందును కాని నేను నిన్ను మూడు పర్యాయములు పిలుచునంతలో నీవు రావలయు"నన్నాడు. విభీషణు డందులకు సమ్మతించాడు

ఆయన స్నానం చేయుచుండగనే మాయా బ్రాహ్మణుడు ముమ్మారు పిలిచి, రంగనాయకస్వామి ప్రతిమను భూమిమీద దించి వెళ్ళిపోయాడు విభీషణుం డంత పరువున తొందరగ సంధ్యావందన క్రమం నెరవేర్చుకొని వచ్చి - యెంత బలమునుపయోగించి పెకలింప చూచినను విగ్రహ మందుండి రవలనయినా కదలలేదు అంతట స్వామి ప్రత్యక్షమై "రావణానుజా! పూర్వమొకప్పుడు కావేరీనది నన్ను తపస్సుచే మెప్పించి "నన్ను గంగానదికన్నను మించి పవిత్రురాలినిగా చేయు"మని యడుగగా నేనామోదించి "కొలది దినములలో నేను నీ తీరమునందే వెలియుదును అప్పు డది మహాక్షేత్రముకాగలదు నీయందు స్నాన పానదానములు చేయువారి జన్మజన్మాంతర పాపములు హరించునట్లును, వారికి సకల సంపదలు కలుగునట్లును, అంత్యమునందు వారికి కైవల్యము సిద్ధించునట్లు కరుణించెదనుగాన నీ యభిమతం నెరవేరగల"దని వరమిచ్చి యుంటిని ఇపుడా కార్యము నీ వలన నెరవేరినది. నీవిచటనే నన్ను సేవింపు"మని చెప్పి యదృశ్యమయ్యాడు

తరువాత రంగనాయక భగవానుని కిచట నాలయ ప్రాకారములు ఏర్పాటొందినవి ప్రధానాలయమునకు నాలుగు శిఖరముల మధ్య విమానము కలదు స్వామి వేదికలాంటి యున్నత స్థానమున పడమరగ తలనుంచి లంకవైపు చూచుచు శయనించి యున్నారు ఆలయమునకు ప్రాకారములున్నవి ప్రతి, దిన

మిచట స్వామివారు మేల్కొనువరకు వీణావాద్యము జరుగుచున్నది సూర్యోదయ ప్రాంతమున పూజారులు కావేరి తీర్థము తెచ్చెదరు గుడి తలుపులు కొంచెంగానే తెరచి లోపలకు పోయినవారు స్వామికి అర్ఘ్యమువూపి, దంతధావనము చేయించి, దీపారాధన చేసి, నవనీత నైవేద్యము చెల్లించి అలంకారము గావించిన పిదప తలుపులు పూర్తిగా తెరిపించి భక్తులకు రంగనాయకస్వామి వారి విశ్వరూప ప్రదర్శనము చేయింతురు

మరికొంచెము సేపటికి పాలు, రొట్టె, వెన్న నివేదనల నిచ్చి - కొంచెం సేపటికి పొంగలి దోసెల విందు చేయించి - ఆ తరువాత రాజభోగం మధ్యాహ్నము మూడింటి సేర్ల బియ్యముతో వండిన అన్నముశాకములు పప్పు క్షీరాన్నము పంచభక్ష్యములు నైవేద్యము సమర్పించి - ప్రత్యేకంగా క్షీరాన్నముతో నైవేద్యమును చెల్లించుచు పిదపవారిగా యాత్రికులకు ప్రసాద వినియోగమును గావించెదరు స్వామివారు నిత్యము కస్తూరీ తిలకంబునే ధరించుచున్నారు

ఆలయ మొదటి ప్రాకారమునందు ఉత్సవములు గమనించుటకు మండపములు మొదలగు వారున్నారు, రెండవ ప్రాకారమునందు విష్వక్సేనులు వెలసి యున్నారు తూర్పు భాగమునందు త్తరే పద్మమున్నది అచటనే యజ్ఞము నందలి బావి కలదు అందలి నీటిని స్వామివారి సేవయందుపయోగించెదరు సుదర్శన చక్రముగా ఉత్తర చక్రమున్నది మూడవ ప్రాకారమునందు మరియు గంగా వాల్మీకినాదులు నెలకొనియున్నారు వారికి ప్రదక్షిణములు జరుగుచున్నవి నాల్గవ ప్రాకారమునందు స్వామి విధిముఖముగా హనుమంతుడు నిలచి నమస్కరించుచున్నాడు మరియు పొన్నమూసము చంద్ర పుష్కరిణియందు స్నానము చేయుచున్నవి అందెందరో హిరణ్య శ్రాద్ధము చేయుచుందురు ఐదవ ప్రాకారమునందు వేణుగోపాల మందిరము, రంగనాయకీదేవి మందిరము, ఆళ్వారుల సన్నిధి మొదలగునవి కలవు బిల్వవృక్షమునకు దక్షిణమున ముక్కోటి ఏకాదశి పర్వదినమునుండి పదిరోజులు తెరచి యుంచెదరు మిగిలిన ఆరవ, ఏడవ, ఎనిమిదవ ప్రాకారములలో వరుసగ ద్రావిడులు పూజారి వైష్ణవులు, బ్రాహ్మలు నివ

సించి యున్నారని వివరించిన సదానందయోగి మరుదినంబున ప్రయాణం సాగించి పోయి సీతా రామేశ్వరంలో మజిలీ చేశాడు

రామేశ్వర క్షేత్ర మజిలీ

నాయనలారా! మనమిప్పటికి కాశీనుండి బయలుదేరి క్షేత్రములలో మజిలీలు చేయుచు దర్శించుకొనుచు రామేశ్వరమునకు వచ్చితిమి ఇక మీకు నేను రామేశ్వర చరిత్రను యిందున్న పుణ్యతీర్థాలు వానిని గురించియు విపులముగ చెప్పెదను దీనిని సీతారామేశ్వర మనియు చెప్పుదురు, సేతునిర్మాణ మెట్లు జరిగినదో తెలిసికొనండి

త్రేతాయుగమున దశరథ మహారాజు అయోధ్య రాజధానిగ కోసల రాజ్యమును పాలించాడు దశరథునికి శ్రీరాముడు పెద్ద కుమారుడు. రాముని భార్య సీత ఒకానొక కారణమున శ్రీరామచంద్రుడు తండ్రిమాట కాపాడుటకు గాను దండకారణ్యములో నివసించవలసి వచ్చింది అప్పుడాయన భార్యయైన సీతయు, తమ్ముడయిన లక్ష్మణుడును రామునననుసరించియే యున్నారు. వారు అప్పుడు పంచవటి ప్రాంతము నందొక పర్ణశాల నిర్మించుకొని అందులో నివసించు చున్నారు.

దండకారణ్యం రాక్షసులది దాని రక్షకుడు లంకాధిపతియైన రావణేశ్వరుడు రాముడు దండకారణ్యము నందున్న రాక్షసులను చంపాడు. రావణాసురుడు రామలక్ష్మణులు యింటలేని సమయాన మాయోపాయం చేసి సీతనెత్తుకొనిపోయి తన లంకలోని యశోకవనమందుంచాడు ఇక్కడ రామలక్ష్మణులకు సీత జాడ తెలియక అడవినంతా గాలించారు చివరకు జటాయువు ద్వారా వారికి కొంత విషయం తెలిసింది రామలక్ష్మణులిద్దరూ ముందుకు సాగి ఋష్యమూక పర్వతం మీదనున్న సుగ్రీవుడనే వానరరాజుతో స్నేహం చేశాడు సుగ్రీవునితో పాటు సుగ్రీవుని మేనల్లుడు - మంత్రియునైన హనుమంతుడు రామునికి నమ్మిన బంటయ్యాడు

వాలి, సుగ్రీవులు కిష్కింధనేలు వానరరాజులు. వారిలో వాలి- బాహుబల

వంటుడు ఒకరోజు దుందుభియనే దానవునితో పోరాడుతూ ఋష్యమూకాద్రి గుహలోనికి పోయి కొన్ని నెలలదాకా బయటకురాలేదు. సుగ్రీవుడప్పుడు అన్న గుహలోనే చనిపోయాడని చెప్పి కిష్కింధకురాజై వాలిభార్య తారను తన వశం చేసుకొని సుఖంగా వున్నాడు. కాని వాలి నిజంగా చనిపోలేదు. గుహలోనే దుందుభిని చంపి దాని కళేబరాన్ని కాలితో తన్నాడు. అది పోయి ఒక మునీంద్రుని ముందు పడినందుకు ఆ ముని కోపించి 'నీవు గాని నీ వంశంవాడెవడైనను కాని, ఇంకొకమారీ కొండమీదకు వస్తే తలపగిలి మరణిస్తా'వని శపించాడు. అందువల్ల వాలి తిరిగి యింటికి పోయి చూడగా తమ్ముడు సింహాసన మెక్కిన సంగతి తెలిసింది. వాలి కడుపు మండి పోయింది. వెంటనే సుగ్రీవుని పట్టుకొట్టి నాలుగు తన్ని మెడబెట్టి గెంటివేసి తమ్ముని భార్య రుమను అపహరించాడు. సుగ్రీవుడేమీ చేయలేక ఋష్యమూకాద్రిమీదకెళ్ళి కాలం గడుపుతున్నాడు. ఇంతలో వారికి రామలక్ష్మణులు తోడయ్యారు.

ఇప్పుడు రాముడు వాలిని చంపి సుగ్రీవుని భార్య రుమను తిరిగి సుగ్రీవున కిచ్చేశాడు. సుగ్రీవుడు తన బలగంతో రావణాసురుని చంపి రాముని భార్య సీతను తిరిగి రామున కిచ్చేటట్టు ఒడంబడికలు జరిగినై. ఇచ్చిన మాట ప్రకారం శ్రీరాముడు వాలిని చంపి సుగ్రీవుని కిష్కింధ రాజ్యానికి మకుటంలేని రాజును చేశాడు. సుగ్రీవుని కిప్పుడు తన భార్యయేకాకుండ అన్నగారి భార్య తార కూడా ప్రియురాలయింది. వాలి కొడుకు అంగదుడు అనుచరుడయ్యాడు.

మొదటి నిర్ణయం ప్రకారం సుగ్రీవుడింక తన వానర సైన్యంతోకూడ రామునికి తోడు చేయవలసిన పని మిగిలిపోయింది. దానికై సీతయున్నచోటు తెలిసికొని రావలసినదిగా నియమించి వానరులను నలుదిక్కులకు పంపించాడు. నూరు యోజనముల సముద్రమును గెంతి మార్గమునందాటి లంకకు చేరుకున్న హనుమంతుడు సీతను చూచి మాటాడి తిరిగివచ్చి రామునికా చల్లని వార్త విని పించాడు. ఇప్పుడు రాముడు లక్ష్మణుడు సుగ్రీవుడు సుగ్రీవుని బలమంతా వెంట

లంకకు పోవలయునని సముద్రుండు దారి ఇవ్వాలి సముద్రం చాలా లోతు కావున్న ఉన్నందున దిగిపోవడంగాని ఎండి పోవడంగాని సాధ్యము కాదు

శ్రీరాముడు సముద్రుని దారి ఇమ్మని అడిగాడు సముద్రుడు పలుక లేదన్న మహోగ్రహంతో ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగించి సముద్రాన్ని ఎండిపోయేలా చేస్తానని గర్జించాడు ఆ సమయంలో ప్రసన్నుడైన సముద్రుడు 'రామచంద్రా! లోతుగా వనరుగు నీ కార్యము నెరవేరుటకు ఉపాయము చెబుతాను విశ్వకర్మ కుమారు డైన నలనీలాచార్యులను నీ సైన్యములో ఉన్నారు వారు ఎక్కడ రాళ్ళు మునిగిన తేలి యుండగలందులకు అసాధారణ ప్రజ్ఞావంతులు వానర వీరులు కొలువు సముద్రం మీదుగ వారధి నిర్మింపచేసుకొని దాటవచ్చును అంతే కాదు-నీలాచార్యుని నీ సేనకు నాయకత్వము వహింపచేయుము నీకు జయము కలుగు' నని చెప్పాడు

రాముని కోరిక నెరవేరునట్లు నలనీలులు వారధి నిర్మించారు రాముడు లంకకుపోయి యుద్ధంలో రావణాసురుని సంహరించి విజయుడై తిరిగి అయోధ్యకు వచ్చేటప్పటికి రామునకు రావణుని చంపిన బ్రహ్మహత్యాపాతకం సంభవించి చూపు హరించిపోయింది అందున రాముడప్పుడు లింగప్రతిష్ఠ చేసి శివునారాధించి మరల చూపును పొందగలిగాడు ఆనాడు రామునిచే ప్రతిష్ఠ చేయబడిన లింగమే అమలింగేశ్వరుడని ప్రసిద్ధికెక్కియున్నాడు ఆ సమయంలోనే సీత, లక్ష్మణుడు, సుగ్రీవుడు, హనుమంతుడు మొదలైన వారంతా వారి వారి పేరులు మీదుగ లింగముల నిలుప ప్రతిష్ఠలు చేశారు అప్పటినేటి తీర్థములు ఏర్పడినవి ఆ తీర్థము లన్నింటిలోను ధనుష్కోటి తీర్థము ప్రధానమైనది

ధర్మపుష్కరిణీ ప్రభావము

నాయనలారా! పూర్వం గాలవ మహాముని దక్షిణసముద్ర తీరమందలి నీలపర్వతమందు ధర్మపుష్కరిణీతీర్థము చెంత చిరకాలము తపమాచరింపగ శ్రీహరి ప్రత్యక్షమై "నీ వరము కోరుకొనుము" అన్నాడు. గాలవుడంతట నారాయణునకు నమస్కరించి "ఇందిరా రమణా! నేను సర్వదా మిమ్మే తలచుచు యుండి మీ సేవ చేయుచుండునట్టి వరమి'మ్మని యర్థించాడు.

ఆ ధర్మనాథుం డంత "గాలవా! చాలాకాలము నాడిక్కడ ధర్ముండను యోగి యొక తీర్థమును నిర్మించుకొని అందు స్నానాదులు చేయుచు తపో నియమంబు పాటించుచుండగ శంభుడు ప్రసన్నుడై ధర్ముని యభిమతంబేమని యడిగాడు. ధర్ముడంతట "దేవా! నేను సదా మీ సంచారరథంబై యుండునట్లును, నా పేరి ప్రపంచమున చిరస్థాయిగ నిలచియుండునట్లును నన్ననుగ్రహింపు'మని ప్రార్థింప పరమేశ్వరుండు మిగుల నొంది "భక్తాగ్రణీ! అట్లైన నీవు నంది యాకారం ధరించి నాకు వాహనమై యుండు'మని చెప్పి వృషభ వాహనుండై కైలాసంబునకు పోయినాడు. ఆ ధర్ముని పేరనే తీర్థము ధర్మపుష్కరిణియై ప్రకాశించుచున్నది కావున నీవు పుష్కరిణీ తీర్థము చెంతనే మరికొంత కాలముండుము. తరువాత నాయందైక్యమొందెద"వని చెప్పిన యనంతరమున నదృశ్యమొందాడు.

ఈ ధర్మపుష్కరిణికే బ్రహ్మతీర్థంబని యొక పేరుగలదు. పూర్వము విశ్వావసు గంధర్వుని కుమారుడు దుర్దముడనువాడు కొందరి స్త్రీలతో గూడి యొక జలాశయంబున వస్త్రములు లేకుండానే జలక్రీడలాడుచున్న సమయంబున వశిష్ఠ మహామునియు నచటకు పోవుట సంభవించింది. మహామునిని చూచిన స్త్రీలు వెంటనే లేచిపోయి బట్టలు ధరించి దూరముననిలువంబడియుండ దుర్దముడు మాత్రము చలించక నందే దిగంబరుడై విహారచేష్టలు గావించుటం జేసి వశిష్ఠ

నాగ్రహించి "ఓరీ! యున్మదాంధుడవగు నీవు భూలోకమున రాక్షసుడవై పుట్టు" మని శపించాడు

ఆ శాపమునకు వణకుచున్న ప్రియురాలిని వెంటబెట్టుకొనివచ్చి యతీంద్రుని పాదములంటి 'మహామునీ! మా నాయందు కాంక్షించుటవలన నింక మా గతేమి! ఆ వారము వేడుకొనుచుంటిమి మా మొరాలకించి యనుగ్రహించి శాపవిమోచన మార్గం తెలుపుమ"ని ప్రార్థింప నాఋషియు దయ దలంచి "ఓరీ! మా శాపము తిరుగులేనిది కావున నీవు దానవుండవయి జన్మించుట తప్పదు కాని కొన్ని సంవత్సరములకు రాక్షస యోనిలో శ్రీమన్నారాయణ మూర్తి చేతి సుదర్శనముచే తెగిపోయిన పిమ్మట తిరిగి నిజాకారము నొందగల"వని చెప్పి వారినోదార్చి మర్యాదమున గర్వమణిగి మునీంద్రునకు నమస్కరించి ప్రియురాలితో తన నివాసమునకు తిరిగిపోయాడు

కొంతకాలమున కాతండు భూలోకమున భయంకర రాక్షసుడయి యుపద్రవించి లోకకంటకుడయ్యాడు మాఘపుణ్యదినమైన యానాటి ప్రాతఃకాలము గాలవ మహాముని యీ ధర్మ పుష్కరిణీ ప్రాంతమునందే జపతపములు చేసికొనుచు సంచరించుచుండగ దానవాకారము దాల్చిన దుష్టయుంతరుడెంచి గాలవుని పట్టబోయాడు ఆ సమయంబున గాలవుండు ప్రాణభయమునొంది "హా! శ్రీహరీ!" యని ఒక్కమాటు బిగ్గరగా పిలిచినంతనే విష్ణుచక్రము పరుగు పరుగున వచ్చి రాక్షసుని ఖండించివేసింది అంతటితో శాపవిముక్తి బొంది నిజరూపము ధరించిన చక్రపాణి సుదర్శనముతో "నేటి దినమునుండి యీ ధర్మపుష్కరిణి యందే నిలిచి యుండుము ఇందు స్నానమొనరించి నా భక్తులను దుష్టులేనియు బాధించు నెడల నా యానతి లేకయే నీవు వారిని వధింపుము ఇకనుండి యీ తీర్థము చక్రతీర్థమనియు చెప్పబడుగాక యని పలికి యంతర్ధానమయ్యాడు

గంధమాధన పర్వతము

నాయనలారా! గంధమాధన పర్వతము సేతువుననుసరించి సముద్రము లోనికి చొచ్చుకొనిపోయి యున్నది. ఆ కొండ నెక్కగలిగినవానికి బ్రహ్మహత్యా దోషములు సైతము హరించుటయేగాక బ్రహ్మలోకమునకు మార్గము దొరుకు నందు సందేహము లేదని పౌరాణికులు చెప్పుచున్నారు. అచట వెంచేసియున్న గౌరీసమేత మహాదేవుని లక్ష్మీనారాయణులు, సరస్వతీ బ్రహ్మ, శచీ దేవేంద్రులు! సమస్త మునిబృందారకులు సేవించి ధన్యులైనారు. ఆ పర్వతము మీద నున్న తీర్థము పేరు తలంచినంతనే జన్మ జన్మలలోని పాపములు హరించి పునర్జన్మలేని శాశ్వత కైవల్యము లభించునని మహనీయులు తెలుపుచుండ ఇంక నా సరో వరంబున స్నానపాన దానములు చేసిన వారెంత పుణ్యాత్ములో చెప్పనలవిగాదు.

ఒకప్పుడు పృథుమతి యను శూద్రుండు హిమవత్పర్వత ప్రాంతానికి పోయి మున్యాశ్రమమందున్న యోగీంద్రులను దర్శించి నమస్కరించి యనంతరమున "తపోధనులారా! జన్మచే నేను శూద్రుండనైనను నాకు వేదా ధ్యయనం సేయ భ్రాంతి కలదు. నాకు వేదమంత్రములను బోధించి నాచే యజ్ఞ యాగాది క్రియలు చేయింపు"డని ప్రార్థించాడు. మునులందరు అంగీకరింపక "ఓయీ! నీవిది యడుగరాని కోరిక. వేదం చదువుటకును, వేదాదుల నాలకించు టకు శూద్రునికధికారం లేదు. కాని నీ యందభిమానం చూపి యీ నిబంధన నతిక్రమించి యే బ్రాహ్మణుండేని నీకధికారం మిచ్చెనేని యాతండు నరక మనుభ వించుట తప్పదు. కావున నీవు విప్రపాదుల కుపచర్యలు చేయుచు జీవింపు"మని హితబోధ చేశారు.

దృఢమతి శౌనకాదులు సత్ప్రవేదం వెళ్ళిపోయి ఆశ్రమాల కట్టు నాటుకొని జలాశయం నిర్మించుకొని పూలవనం పెంచుకొని దేవతార్చనలు సలుపుచు పంచయజ్ఞాలు దినము తప్పక చేయుచుండ కొంతకాలం గడిచింది. ఒకనాడు గర్గముని వంశానికి చెందిన సుమతి యనే తెలివిగల బ్రాహ్మణుడు వచ్చి ఆతి వాని అతిథి మర్యాదలు గ్రహించి ఆశ్రమంలో నివసించెను. దృఢమతికి వేదాధికారం ఇచ్చి యజ్ఞములు చేయించుచుండ కొంతకాలము గడిచిన పిదప మరణించాడు

చనిపోయిన సుమతి నరకములో కొన్ని వేల సంవత్సరముల కాలము కష్టములనను భవించిన తరువాత భూమిమీద చెట్లుగను - జంతువులుగను జన్మనెత్తి చివరకు సింహళ చండాల శూద్ర వైశ్యులందుదయించిన యనంతరమున బ్రాహ్మణుల యింట పుట్టు గలిగాడు అట్లు జన్మించిన విప్రకుమారుండు చిన్నవాడయ్యు బ్రహ్మరాక్షసి పట్టు పీడింపబడుచుండగా నాతని తండ్రి కుమారునికై చింతించి దిక్కుతోచక అగస్త్యముని కీ యుదంత మంతయు చెప్పుకున్నాడు. అగస్త్యుండును విప్రవర్యా ఆలోచించి "భూసురోత్తమా! భయపడవలసినపనిలేదు. గంధమాదన పర్వతం మీదనున్న తీర్థం బున నీ కుమారుని మూడు దినములు స్నానములు చేయింపుము ఆ తీర్థమందలి మహాత్మ్యంబున నెట్టి భూత ప్రేత పిశాచముల బాధలైనను తీరిపోవును సంశయము మానుము లేదు. అతండు సుమతియైన నాడు చేసిన పాపంబులను నశింపగలవనియు నుపదేశింప నా బ్రాహ్మణుండగ్నిఖంబున తన కుమారుని గంధమాదన పర్వతమందలి కుండమున స్నానము చేయించి నంతనే విప్రకుమారుని నావేశించియున్న బ్రహ్మపిశాచి తొలగిపోయింది పాపములు హరించినాయి పూర్వ జన్మ జ్ఞాన ముదయించినదని సదానంద యోగి శిష్యులకు వివరించాడు

సీతా సరోవర తీర్థము

నాయనలారా! సీతా రామేశ్వరమునందలి [illegible] తీర్థము [illegible] విడిచి వారు సముద్ర తీర్థమునందలి ప్రభావముతో [illegible] సీతా [illegible] సంఘ [illegible] ఋషీశులు [illegible] [illegible] 'జానకీ, నీవింతవరకు [illegible] [illegible] చేసుకొనుమని [illegible] [illegible] 'అని శాసించాడు [illegible] [illegible] ఆ సమయమునందు సీతాదేవి [illegible] [illegible] సీతా సరోవరమను పేరు వచ్చింది

[illegible] [illegible] ఆ [illegible] సంతోషము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంతోషించి [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అంతెత్తిపోయాడు [illegible]

యుద్ధంలో దేవేంద్రుడు ఎదరాని పోట్లు పడిన తరువాత నెటులనో దానవ రాజేంద్రుని సంహరించాడు. ఆ పాలాసురుని చంపిన కారణంబున దేవేంద్రునకు బ్రహ్మహత్యా పాతకం చుట్టుకుంది. అందువల్ల అనుభవించుచున్న బాధలు గాథలు కావు. భర్త యొక్క స్థితి చూడలేక శచీదేవి దేవగురువులైన బృహస్పతి భగవానుల వారిని తక్కిన మునీంద్రులను రావించి వారి యెదుట మొర్రాయి గోడువిని పడి "మహామునులారా! రాక్షసుని చంపిన నా పెనిమిటికి బ్రహ్మహత్యా పాతకము కల్గుటకేమి కారణము! జరిగిన ఈ దోషము పోవుటకు ఏది మార్గ'మని అడిగింది.

అందుకా మునులు 'అమ్మా శచీదేవీ! నీ పతిచే చంపబడిన కపాలా ఘనుండు రాక్షస వంశమువాడే కాని కవియను బ్రాహ్మణుని యందు జన్మించిన కారణమున దానవుడైనను బ్రహ్మహత్యా పాతకము సంభవించినది. సీతా రామేశ్వరము నందున్న సీతా సరోవరమందు మునిగినచో నీ మగని పాపములు నిశ్చయముగా హరించగలవు. ఆ తీర్థము నంతటి ప్రభావమున్నదని చెప్పారు.

బృహస్పతి సందేశమును విని శచీదేవియు, జయంతుడు మున్నగు వారు దేవేంద్రుని సీతా సరోవరంబున ముమ్మారు తలమునుగ స్నానము చేయించి నంతనే వానిని చుట్టుకొనియున్న బ్రహ్మహత్యా దోషముంతయు సూర్యరశ్మి తగిలి మంచుబిందువుల మాయమైపోయింది. దేవ మునీంద్రులంతయు నా తీర్థ ప్రభావమునకు మహాశ్చర్య చకితులయ్యారు.

రామకుండ ప్రభావము

నాయనలారా! అగస్త్యముని శిష్యులలో నివాడైన సుతీక్ష్ణుండు రామకుండమున ప్రతిదినము స్నానమాచరించి ఐదువేల రామనామ స్మరణము సేయు

చుండ కొంత కాలంబునకు శ్రీరామచంద్రుడు దర్శనమిచ్చి భక్తుడడిగిన చందంబున వానికి అద్వైత జ్ఞానము, పరకాయ ప్రవేశ విద్య, గాలిలోను గగనమందున ఎగురించు శక్తి అరువది నాలుగు కళలందు పాండిత్యము జంతువులు పక్షులు క్రిమికీటకంబులు భాషించునట్టి భాషాజ్ఞానము మొదలగున వన్నియు ప్రాప్తించునటుల వర మొసంగెను కావున రామకుండముతో సమానమైన తీర్థమెందునలేదని చెప్పబడుచున్నది ఇచట గట్టిపోటు విలువగల వస్తువు దాన మొనరించినను గొప్ప ఫలితము నొందెదరు

ద్వాపర యుగాంతమున మహాభారత యుద్ధం జరిగింది కౌరవ పక్షమునను భీష్ముడు పడిపోయిన తరువాత దుర్యోధనుడు ద్రోణాచార్యుల వారిని సర్వ సైన్యాధిపతిని చేశాడు కురు సేనల కగ్రనాయకత్వం వహించిన ద్రోణుడు సంతోషించి సమరంలో పాండవులమీద విజృంభించాడు ఆయనధాటికెవరూనిలువ లేకపోయారు అప్పుడు శ్రీకృష్ణుడు మొదలైనవారు గుమిగూడి ద్రోణాచార్యుల వారిని చంపే యుపాయ మాలోచించారు ఆచార్యులు తన కుమారుడైన అశ్వత్థామ మరణవార్త వింటే కానింక జీవించి యుండునని యొకప్పుడు శపథం చేసినమాట వారికిపుడు జ్ఞప్తికి వచ్చింది దానికి తగినట్లె అశ్వత్థామ యిపుడు తండ్రి పంచను లేకుండ దూరప్రదేశంలో యుద్ధం చేయుచున్నందున నీ కుమారుడు చనిపోయాడని చెప్పి ద్రోణాచార్యులవారిని మోసగించవచ్చును ఐతే తన కుమారుడు మరణించాడని మనము చెప్పితే గురువుగారు నమ్మరనే ఒక గడ్డుసమస్య యేర్పడింది

ధర్మరాజు అబద్ధమాడడనే ప్రతీతి యున్నది కనుక ఆయన నోట వింటే గురుండు తప్పక నమ్ముతాడే కాకుండ యుద్ధము విరమించి ప్రాయోపవేశ

మన చనిపోవడం నిజం. అంతవరకు అశ్వత్థామ చనిపోయాడని అని రామకుండ మున స్నానము చేయించుమని చెప్పగా శ్రీకృష్ణుడాది అందరు సమేతముగ పాండవులు సేతు రామేశ్వరమునకు పోయి రామకుండమునందు స్నానము చేసి వచ్చినంతనే మరల గగనవాణి "పాండవాగ్రజా! మహా పవిత్రమైన రామకుండమున మునిగితివి కావున నీ పాపములు హరించినవి. ఇదిగో ఇప్పుడు గట్టిగా నమ్ము" మనియు పలికింది. అంత ధర్మరాజు సంతోషముగా హస్తినాపురమునకు తిరిగివచ్చి సామ్రాజ్య పట్టాభిషేకము చేసికొని నిత్యము దేవబ్రాహ్మణులను పూజించుచు పాలనాలు సలిపించాడు.

రామకుండము చెంతనున్న రామునిచే ప్రతిష్ఠ చేయబడిన శివలింగము సారాధించిన వారికి తొలగని పాపములు గాని కలుగని సంపదలు గాని యుండవని వాల్మీకి మొదలైన ఋషులు వచించియున్నారు. నారదాది మునులు రామకుండ ప్రభావమును గాన మొనరించారు.

లక్ష్మణకుండ ప్రవేశము

నాయనలారా! లక్ష్మణ కుండము మహా ప్రభావముగలది. దీని గురించిన ఇతిహాసమొకటి వినదగినది. భారత యుద్ధంలో శ్రీకృష్ణుడు పాండవుల పాతియని ప్రజలు చెప్పుకొనుచున్నారు. శ్రీకృష్ణునియున్న బలరాముడు కూడ రామునకట్టి మహాపాతకము లేదు. కాని తమ్ముని మంటలించుటకు ధర్మరాజుకు వచ్చింది. కాని ఆయన నేను బద్ధమాడనని గట్టిగా చెప్పినాడు. అప్పుడు ఆ శ్రీకృష్ణుడు మళ్ళీ యుక్తితో అశ్వత్థామ అనే ఏనుగు చనిపోయింది అనుచు

లు 'అశ్వత్థామ హతః కుంజరః' అంటే చాలన్నాడు ధర్మరాజు [illegible] ద్రోణాచార్యులవారు వినబడేలాగా "అశ్వత్థామ హతః" అని [illegible] "కుంజరః" అని "నా సత్యవ్రతం నేను నిలుపుకున్నాను గదా" అని [illegible] అదిగాక "కుంజరః" అన్నప్పుడు తక్కినవారు వాద్యాలు మోగి [illegible] ఎలాగైతేనేం ద్రోణుడు తన కొడుకు నిజంగానే చనిపోయాడనుకొని [illegible] లించాడు తరువాత పాండవులకే విజయం లభించింది

తరువాత ధర్మరాజు పట్టాభిషేకం చేసికొనదానికి అన్ని [illegible] పూర్తయ్యాయి ఆయన సింహాసనంమీద యెక్కబోవు సమయంలో ఆకాశవాణి [illegible] యుధిష్ఠిరా! నీవు అశ్వత్థామ బ్రతికియుండగ చనిపోయాడని [illegible] మాట విన్నంతనే పుత్రశోకంతో ద్రోణాచార్యులు చనిపోయారు [illegible] కావున నీవు [illegible] గురుద్రోహివి [illegible] ద్రోహివి [illegible] పాపాత్ముడవు నీ పవిత్రమైన హస్తినాపుర సింహాసనం [illegible] లాగ పలికింది, ఆ మాటలు విని ధర్మనందనుడు [illegible] వ్యాసాది మునులు [illegible]

నారదాది మునులంతా మోదించి శ్రీకృష్ణునితో 'వాసుదేవా' [illegible] రామేశ్వరము నందు రామకుండ మున్నది కదా! అందు మునిగిన వారికి బ్రహ్మ [illegible] హత్యాది దోషములు హరించును కావున [illegible] యుధిష్ఠిరునిచే [illegible] మతము [illegible] యుద్ధసమయంలో తాను తీర్థయాత్రకు పోవ [illegible] కున్నాడు

ద్వారకా నగరమునుండి బయలుదేరిన బలరాము [illegible] తీర్థమున పితృదేవతలకు తర్పణలు వదిలి తరువాత మరికొన్ని క్షేత్రాలు [illegible] చుచు కొలదిదినములో నైమిశారణ్యంబునే మునులంపరు [illegible]

పోయాడు బలరాముని చూచినంతనే మునులంతయును లేచి నమస్కరించుచు ప్రతి నమస్కారముల నందుకొనుచు కుశల ప్రశ్నల జేయుచున్నను సూతమహర్షి నిర్లక్ష్యముగ కూర్చొని యున్నందున బలరాము డాగ్రహించి దర్భతో వానితలపై కొట్టాడు వెంటనే సూతముని తల తెగి చనిపోయాడు

మునులంతట "యాదవరాజా! నీవాదిశేషావతార మూర్తివని యెరింగియుండిన కొనియాడుచున్నవి. అయినను నిరంతరము పరమేశ్వరుని లీలలనే ప్రవచించుచు మహా పుణ్యశాలియైయున్న సూతుని చంపుట మంచిదికాదు. నీకు ముని హత్యాపాతకంబు ప్రాప్తించుటకు సందియంబులేదు. కావున నీవు నీ సంకర్షణ మాయా ప్రభావంబున వీనిని బ్రతికించి మునిహత్యాపాతకంగాని-అపకీర్తిగాని పొందవలెనంటు"మని పలుక నా ద్వారకానాథుండు సంతసించి సూతుని తిరిగి బ్రతికించాడు పునర్జీవితుం డయిన సూతుండును—మిగిలిన మునులు బలరాముని గౌరవించారు

అదియునుగాక వల్కలుండను రాక్షసుడు బలవంతుడై యీ మునులు ఆచరించుచున్న యజ్ఞముల నన్నింటిని భంగ మొనరించుచుండెననియు, మునులను హింసించుచుండెననియు ముని పత్నులను చెరబట్టుచుండెననియు వారల వలన నాలకించిన బలరాము డాగ్రహించి యీ దానవుని సంహరించాడు అటుమీదట మునుల నుండి వీడ్కోలు పొందిన రోహిణీ కుమారుడు తీర్థయాత్రలు గావించుకొని తిరిగి నిజపురంబున కేగుచుండ గగనవాణి బిగ్గరగా "వాసుదేవా! సూతుని బ్రతికించినంత మాత్రమున నీ దోషం సంపూర్ణముగ హరించలేదు పాపంబుల గొన్నింటిని మిగిలించుకొని యింటికిపోవుట మంచిదిగా"దని పలికింది

బలరాము డంతట తిరిగి నైమిశారణ్యమున కుంబోయి దానాలకించిన పలుకుల నా మునులకు వినిపించి "నేను పరిపూర్ణముగ పాతకంబుల బాయుటకేమి

చేయువలయు' నని సూత్రముసీంద్రాదులు "బలరామా! నీవు గంధమాదన పర్వతము నందున్న లక్ష్మణ కుండమున స్నాన మొనరించినచో నీ సంకల్పము నెరవేరగల"దని చెప్పారు వారి మాటల ప్రకారంబున కృష్ణాగ్రజుండు సేతు రామేశ్వరమునకు పోయి గంధమాధన పర్వతము నెక్కి లక్ష్మణ కుండమున స్నానం బొనరించి సంపూర్ణముగ పాపరహితుడై ద్వారకకుపోయి సుఖసౌఖ్యము లనుభవించాడు

హనుమత్కుండ ప్రభావము

నాయనలారా! శ్రీరాముడు లంకనుండి తిరిగి యయోధ్యకు పోవ సేతువు దాటినంతనే కంటిచూపు కనబడకపోయింది కారణము లేని కారణంగా దృష్టి హరించిపోవుట కేమి కారణంబున యడుగగ నలనీలాచార్యులు 'రాఘవా! బ్రాహ్మణుండైన రావణుని వాని వంశము నంత మొందించితివి బ్రహ్మహత్యా పాతకంబున నీ చూపు నష్టమైనది ఐనను చింతింప పనిలేదు ఇచట గంధ మాదన పర్వతం మీద శివప్రతిష్ఠ చేయుము కోల్పోయిన నేత్రదృష్టిని మరల యథావిధిగ పొందగల"వని కర్తవ్యం నుపదేశించారు

నలనీలాదులు మాటలందు రామునకు సమ్మతిమున్నది రాక్షస మోదించెద వెంటనే శివప్రతిష్ఠ జేయ నిశ్చయించుకొని జ్యేష్ఠ శుద్ధ దశమి బుధవారం హస్తా నక్షత్రంబున ప్రతిష్ఠ చేయుటకు శుభలగ్నము నిశ్చయించిన తరువాత హనుమంతుని పిలిచి "వత్సా! మనకిపుడు శివలింగము కావలయునుగదా! నీవడే కైలాసమునకు పోయి పార్వతీ పరమేశ్వరుల నడిగి శ్రేష్ఠమైన లింగమునుగొని తెమ్ము"ని నియోగించినందున అంజనీ తనయుండు వాయువేగంబున కైలాసంబునకుపోయి గౌరీశంకర

పల కీయుదంతమంతయు నెరింగించి వారి ఎదుట లింగమును గైకొని తిరిగి రా కయున్నందున ఇప్పటికి కొంతకాలమైనది

గంధమాదన పర్వతంమీద రాముడు మొదలగు వారాంజనేయుని రాక కెదురు చూచుచున్నారు కాని హనుమంతుని జాడలేదు నిర్ణయించిన లగ్నం మించిపోవుచున్నది ఏమిచేయుటకు తోచక రాముడు మదనపడుచుండగ సీత యిసుకతో నొక లింగమును చేసియిచ్చింది గత్యంతరములేక దాశరథి సీతచేసి యిచ్చిన సైకతలింగమునే నిర్ణీత స్థానమునందు శుభముహూర్తము మించకుండగ వేదమంత్రములతో ప్రతిష్ఠ చేశాడు ప్రతిష్ఠానంతరం జరుపవలసిన క్రియలు పూజలు క్రమము ననుసరించి జరుపబడుచున్నవి

అంతలో కైలాసంనుండి శివుడిచ్చిన లింగముతోడ హనుమంతుడు తిరిగి వచ్చాడు అప్పటికె ప్రతిష్ఠ జరిగినందున హనుమంతుడు చాలబాధపడ్డాడు పొంగి పొంగి వచ్చే దుఃఖాన్ని నిలుపుకోలేకపోయాడు నేనింత కష్టపడినందుకు ప్రయోజన మేమిటి! ఇప్పుడీ లింగమును తెచ్చి యేమిచేయవలయునని వాపోయాడు కొంత వరకు రాముని నిష్ఠూరం లాడాడుకూడా నిజానికి రాముడు గానీ, లక్ష్మణుడుగాని, సీతగాని, విభీషణుడుగాని, నలనీలులుగాని, సుగ్రీవాంగదజాంబవంత సుషేణాదులు గాని మాటాడలేకపోయారు.

శ్రీరాముడే ఆంజనేయుని కౌగిలించుకుని "వత్సా! హనుమా! నీవు నాకాత్మీయుండవు నా తమ్ములలో నొకడవని నేనింతకుముందే చెప్పియుంటిని నాయీ నేటి విజయానికి నీవు కారకుండ వనుటయు సత్యము . నీ యందు నాకేనాడును భేదాభిప్రాయముండదు కాని నీవు కైలాసమునుండి లగ్నకాలమునకు రాలేకపోతివి ముహూర్తము మించరాని దయినది కావున నీవిప్పు డింకొక పనిచేయుము. నేను ప్రతిష్ఠించిన ఈ రామలింగేశ్వర లింగమునకు సమీపమునందే నీవీ లింగమును ప్రతిష్ఠచేయుము నీచే ప్రతిష్ఠ చేయబడిన ఈ లింగము హనుమ

లింగమును ప్రఖ్యాతి నొందగలదు అదియునుగాక నేను స్థాపించినది యిసుక లింగమేకాని నీవు స్థాపించినది సాక్షాత్పరమేశ్వరు డిచ్చిన లింగముగదా! ఇంక నీకి విచారమెందులకని సమాధానం చెప్పాడు

రాము సందేశము కాదనక ఆంజనేయుండు రామలింగేశ్వర లింగమునకు ఉత్తర భాగంబున తాను తీసుకొని వచ్చిన శివలింగమును ప్రతిష్ఠించి పూజించాడు మనమీనాటికిని గంధమాధన పర్వతంబుమీద నాయా లింగములను గాంచి సేవించి కృతార్థులము కానవకాశములున్నవి ప్రతిష్ఠకుముం దాంజనేయుడు శోకించుచు భూమిమీదంపడి దొరలినచోట నొక గుంట పడింది అంతట గంగాజల మాగర్భము నిండినది దానికి హనుమత్కుండమని పేరు కలిగింది ఆ కుండమున స్నానము చేసినవారికి పంచ మహాపాపములు తొలగుట యందెట్టి సందేహం లేదు మరియు వారికి భూతప్రేత పిశాచభయములుండవు దారిద్ర్యము సంభవింపదు

యాత్రా పరిసమాప్తము


నాయనలారా! ఇక్కడ కాశీరామేశ్వర యాత్రకు సంబంధించిన సకల తీర్థములు, సకల క్షేత్రములు, సకల దేవతామూర్తుల వర్ణింపవలయునన్నను ఆయా ఇతిహాసంబుల వివరింపవలసియున్నను బ్రహ్మకులకైనను సాధ్యంగాని పనియని నేనింతకుముందే చెప్పియుంటిని ఇంతకు మనం చూడదగినవనియు - విడువదగినవియు - సేవింపదగినవియు ననేకములు మిగిలియున్నవి

ఈ సేతురామేశ్వరమందును బేతాళ వరదతీర్థం, మంగళతీర్థం, అమృతవాపి తీర్థం, బ్రహ్మకుండము, అగస్త్య తీర్థం, జటాతీర్థం, లక్ష్మణతీర్థం, శివ తీర్థం, శంఖతీర్థం, కోటితీర్థం, ధనుష్కోటి తీర్థంలు మొదలయిన పెన్నియోగ్యతలవు అవిగాక రామసైన్యమున నున్న వారందరి పేరున ననుసరించిన నలతీర్థం, నీలతీర్థం, సుగ్రీవతీర్థం, గవయ తీర్థం, గజతీర్థం, శరణతీర్థములు మొదలయినవి గూడ పెక్కులున్నవి

మనమిప్పటికి చూచిన ఈ క్షేత్రములు చాలును ఈ సేతురామేశ్వరం బున ముఖ్యముగ చేయవలసిన పనులను మాత్రము పూర్తిచేసుకొని తిరిగి కాశీకి పోవుదము రం"డని శిష్యజన సమేతంబుగ తిరిగి ప్రయాణమై పుణ్యతీర్థములలో స్నానములు చేసి హోమములందు బొట్లుధరించి గంధమాదన పర్వతమునందు రామేశ్వర లింగము హనుమల్లింగము మొదలైన దివ్యలింగమూర్తుల నారాధించి యథా శక్తిసంపన్న బ్రాహ్మణులకు యాచకులకు దానంబు లొసరించిన యనంతరమున నాటికి వారంద రును విశ్రాంతి తీసుకున్నారు

ఇవ్విధంబున కాశీరామేశ్వర యాత్ర ముగించుకొనిన సదానందయోగి మరుదినంబున శిష్యజనంబుల వెంటనుంచుకొని వెనుకకు మరలి ప్రయాణము సేయుచు మునుపు నివసించిన చోటులలో గాక క్రొత్త దృశ్యంబుల చూచుచూ అందందుగల మహామునుల సందర్శించుచు కాశీపురంబునకు చేరి అన్నపూర్ణా విశ్వనాథ స్వాములకు నమస్కరించి తరువాత నిజాశ్రమంబు చేరుకున్నారు

కథ కంచికి—మన మింటికి


English
Hindi
Dictionary


Little Master's
English
Grammar